విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 31, అక్టోబరు 2025

అడుగు తీస్తే.. పెట్టలేం..

విశాలాంధ్ర - విడపనకల్లు: దినసరి ప్రయాణాల్లో ప్రజలకు కష్టాలు - అధికారుల నిర్లక్ష్యం పట్ల ఆగ్రహంతక్షణం సమస్య పరిష్కరం కోరుతున్న గ్రామస్తులు ఆర్. కొట్టాల గ్రామంలో పలు రోడ్లు గుంతల పడి బురదమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి యేడాది పూర్తి అయినా ఆ రోడ్లలో ఎలాంటి మార్పులేదు. బీసీ కాలని (విజయ నగరం కాలని) ప్రధాన రహదారి నుంచి వర్షం వస్తే పాదచారులు బురదలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దానికి తోడుగా వృద్ధులు,పిల్లలు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. అలాగే బురద వల్ల కాలు జారి పడటం ఇలా ఒకటి కాదు ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎన్ని సార్లు పంచాయతీ కార్యదర్శి, ప్రజా ప్రతినిధులులకు చెప్పుకున్న ఫలితం లేకపోవడంతో ఆ గ్రామం ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కూటమి ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రైతాంగ సమస్యలపై వైసీపీ ప్రత్యక్ష పోరుకు సిద్ధమవుతున్నట్లు వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభమై నెల గడిచినా రైతులకు సబ్సిడీతో పప్పుశనగ విత్తనాలు పంపిణీ చేయలేని పరిస్థితి ఉందన్నారు. గత ఏడాది జిల్లాకు 27 వేల క్వింటాళ్ల పప్పుశనగ కేటాయిస్తే ఈ ఏడాది కేవలం 14 వేల క్వింటాళ్లు మాత్రమే కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. దీనిపై ఒక్క ప్రజాప్రతినిధి కూడా అడిగిన పాపానపోలేదన్నారు. ఇటీవల నిర్వహించిన డీఆర్‌సీ సమావేశంలో ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేస్తామని సాక్షాత్తూ మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినా ఇంత వరకు అతీగతీ లేదన్నారు. గిట్టుబాటు ధరలు లేకపోతే గతంతో టమోటా పంటను మాత్రమే రైతులు పారేసిన ఘటనలు చూశామని, కానీ నేడు అరటి, చీనీ, మామిడి పంటలను కూడా రోడ్డుపై పడేస్తున్నారన్నారు. మొక్కజొన్న పంట సాగు సమయంలో ధర ఉన్నా చేతికొచ్చిన సమయంలో ఉండడం లేదన్నారు. ఇటీవలి వరకు క్వింటా మొక్కజొన్న రూ.2800 ఉంటే ఇప్పుడు రూ.1800కి పడిపోయిందన్నారు. ఓ వైపు దిగుబడి రాక.. మరోవైపు గిట్టుబాటు ధర లేకపోతే రైతులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో పంట నష్టపోతే ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ వచ్చేదని.. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, రైతాంగ సమస్యలపై వైఎస్ఆర్‌సీపీ ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం ఉరవకొండ పట్టణంలో ఇంటింటికి మంత్రి కార్యక్రమానికి కేశవ్ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పట్టణంలో విస్తృతంగా పర్యటించి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడికక్కడే ఆయా శాఖల అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉరవకొండ పట్టణంలోని బోయ వీధి, లాలు స్వామి గుడి, పాత బజారు, కామన్న కట్ట, కొండప్ప బావి, ముగా బసవన్న కట్ట వీధులలో పర్యటించి నేరుగా ప్రజల ఇంటి వద్దకే వెళ్లి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని గ్రామీణ బ్యాంక్ వద్ద ఉరవకొండ పట్టణంలో ఇంటింటికి త్రాగునీటి సౌకర్యం కల్పించినందుకు మంత్రి పయ్యావుల కేశవ్‌కి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించి పట్టణ నాయకులు, ప్రజలు, తదితరులు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలోని శ్రీ మల్లేశ్వరస్వామి గుడిలో పూజలు చేసి మంత్రి పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా గుంతకల్లు రోడ్డు నుంచి కనేకల్ రోడ్డు వరకు వేస్తున్న రోడ్డు నిర్మాణం వల్ల ఇల్లు కోల్పోతున్నామని కొంతమంది ప్రజలు తెలపగా, మంత్రి మాట్లాడుతూ పట్టణ ప్రజలు అభివృద్ధికి సహకరించాలని, రోడ్డు నిర్మాణం వల్ల నష్టపోయిన వారికి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-పెద్దవడుగూరు: మండలంలోని గుత్తి అనంతపురం సమీపంలో ఉన్న మాసినేని పాఠశాల ఆవరణంలో మంగళవారం జరిగిన పాఠశాల క్రీడల్లో లక్షుంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. అండర్ 14అండర్ 17కబడ్డీ,షాట్ పుట్, ఐజం ప్,పరుగు, లాంగ్ జంప్,డిస్క్ త్రో వంటి క్రీడల్లో సత్తా బాలుర బాలికల విభాగంలో 16 బంగారు పతకాలతో పాటు నాలుగు వెండి,మూడు కాంస్య పతకాలను కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషాచలం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పథ పతకాలు సాధించిన విద్యార్థులను అందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు కృప కిరణ్ పలువురు ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

ప్రజలు విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండలంలోని పెద్ద పేట గ్రామంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు గురువారం గ్రామంలోని ప్రజలకు విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డ్రైడే ఫ్రైడే గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ జుబేదా సూపర్వైజర్లు రాంప్రసాద్ గౌడ్ హెల్త్ అసిస్టెంట్ శరత్ ఏఎన్ఎం విజయలక్ష్మి ఆశా కార్యకర్త మల్లేశ్వరి పాల్గొన్నారు.

ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శికి ఘన సన్మానం

విశాలాంధ్ర-కుందుర్పి: ఆంధ్రప్రదేశ్ ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కె.కృష్ణమూర్తికి సీపీఐ కుందుర్పి మండల పార్టీ తరపున గురువారం ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, మండల ఎస్టీయూ నాయకులు మండల కార్యదర్శి శివలింగప్ప, సహాయ కార్యదర్శి శామ్యూల్, కోశాధికారి ఎల్ హనుమంతరాయుడు, సీపీఐ సీనియర్ నాయకులు హరిదాసులు, వై.గోపాల్ ఆర్టిఐ గోపాల్ రాజ్ కుమార్ రవి విరుపాక్షి రమేష్ ఎం.మంజునాథ అలాగే కృష్ణమూర్తి ప్రియ శిష్యురాలు ఎల్ నవనీత పాల్గొన్నారు. సీపీఐ నాయకులు మాట్లాడుతూ వారి గురువుకి మరిన్ని అవకాశాలు వస్తూ ముందుకు వెళ్లాలని, మండలంలో ఎస్టీయూ సంఘాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని కోరారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తహసీల్దార్ మునివేలు, ఎస్ఐ నబీరసూల్ సూచించారు. గురువారం కురువల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చట్టాలపైఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలను రక్షించేందుకు రాజ్యాంగంలో ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలనిసూచించారు. గ్రామాల్లో కక్షలు, గొడవల జోలికి వెళ్లకుండా అందరూ కలసిమెలసి జీవించాలన్నారు. కార్యక్రమంలో, ఎంపీడీవో విజయభాస్కర్, ఆస్ఐ బాలకృష్ణ, విఆర్ఓ భీమప్ప, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే క్షయ వ్యాధి నివారణ

విశాలాంధ్ర-తాడిపత్రి: పౌష్టికాహారం తీసుకోవడంతోనే క్షయ వ్యాధిని నివారించవచ్చని వైద్యాధికారి డాక్టర్. సుమన్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని టైలర్స్ కాలనీలో ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 21వ వార్డు కౌన్సిలర్ టి. హుస్సేన్ భాష ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్. సుమన్, డాక్టర్. యశస్విని పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టైలర్స్ కాలనీలో కొంతమంది పేదవారు క్షయ వ్యాధితో బాధపడుతుండగా, ఈ విషయాన్ని గుర్తించిన 21వ వార్డు కౌన్సిలర్ టి. హుస్సేన్ భాష సహాయ, సహకారాలతో దాదాపు ఐదు నెలల నుండి టిబి ముక్తాభారత్ అభిమన్య కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ టి.హుస్సేన్ భాష దాదాపు 20 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహారం, మందులు పంపిణీ చేశారు. టీబి సూపర్వైజర్ సునీల్ కుమార్ డిపిఎస్ మహేశ్వర రెడ్డి, సౌందర్య, బాల ఓబుల్, పుల్లయ్య, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు

విశాలాంధ్ర-ఉరవకొండ: స్థానిక ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గురువారం జరిగిన అండర్ 14 అండర్ 17 గుంతకల్లు డివిజనల్ లెవెల్ స్కూల్ గేమ్స్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్ప చేతుల మీదుగా ట్రోఫీలు, బహుమతులు ప్రధానం చేశారు. బాల,బాలికలకు షటిల్ బ్యాడ్మింటన్ యోగా, కోకో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఎంఈఓ టు రమాదేవి, వజ్రకరూర్ ఎంఈఓ ఎర్రి స్వామి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షాషావలి, డివిజనల్ లెవెల్ కోఆర్డినేటర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ పోటీలకు గుత్తి, గుంతకల్ వజ్రకరూర్, విడపనకల్లు, ఉరవకొండ మండలాలు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు కాశీ విశ్వనాథ్ ఆశ్రఫ్ మారుతిప్రసాద్,రాఘవేంద్ర,ప్రభాకర్,నాగరాజు,రమేష్‌లు పాల్గొన్నారు.

జీవన సమతుల్యం.. ఆరోగ్య రక్షణ

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ: సంపాదన లక్ష్య సాధన కాకుండా..జీవన సమతుల్యం.. ఆరోగ్య రక్షణ జీవనాడిగా నిలుస్తుంది అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి రాధిక పేర్కొన్నారు. మిట్స్ కళాశాలలో విద్యార్థులు మానసిక స్థితి, భావ ద్వేగ ఆరోగ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ.. నైతిక విలువలు,సంతృప్తికరమైన జీవన, తల్లిదండ్రుల ప్రోత్సాహకం, విద్యార్థుల విజయ వెనక కృషి ఎంతో ఉంటుందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామనాథన్, డీన్ చంద్రప్రకాష్ గుప్తా, కోఆర్డినేటర్ నిరంజన్ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు జీవామృతం

జీజీహెచ్‌లో అనంత తల్లి పాల నిధికి విశేష ఆదరణ ..

విశాలాంధ్ర - అనంతపురం : తల్లిపాలు పుట్టిన బిడ్డకు జీవామృతం అనే నినాదంతో స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఏప్రిల్ 8న అనంత తల్లి పాల నిధి ఏర్పాటు చేశారు. గత ఐదు నెలలుగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడంతో విశేష ఆదరణ లభిస్తోంది. ఈ విషయంపై అనంత తల్లి పాల నిధి పర్యక్షకురాలు డాక్టర్ జి.హేమలతో విశాలాంధ్ర గురువారం మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రంలో గత పది సంవత్సరాలు పైగా కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల, తిరుపతి రియాస్పత్రిలో 2024లో రోటరీ క్లబ్, 2025లో అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ ఏఆర్‌జె ఎస్ స్టీల్స్ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా తమ బిడ్డకు ఇవ్వగా మిగులు పాలను స్వచ్ఛందంగా దానం ఇవ్వడానికి ముందుకు వచ్చే ఆరోగ్యకరమైన తల్లులు దగ్గర నుంచి పాలను సేకరించి, సమగ్రంగా అన్ని పరీక్షలు నిర్వహించి, భద్రపరిచి, అవసరమైన చిన్నారులకు అందించడమే అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రోజుకు 20కి పైగా తల్లులు తమ పాలను పాల నిధికి అందిస్తున్నా రన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులకు తమ బిడ్డకు పాలు ఇవ్వలేనప్పుడు వారికి అందించడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ పర్యవేక్షణలో ఉన్న చిన్నారులకు తల్లి పాలు నిధి ద్వారా అందించడం జరుగుతోందన్నారు. నగరంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రిలో ఉన్న బాలింతలకు ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యం ద్వారా ఒక లేఖ తీసుకొని తల్లిపాలను ఆస్పత్రి యాజమాన్యానికి సమగ్ర పర్యవేక్షణలో ఇవ్వడం జరుగుతోందన్నారు. తల్లిపాల నిధికి దాతలు తమ పుట్టినరోజు, వారి కుటుంబ సభ్యుల వర్ధంతి దినం రోజున డ్రై ఫ్రూట్స్, చిక్కీలు, ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లి పాలు స్వచ్ఛందంగా ఇవ్వడానికి వచ్చిన వారికి సన్మానం చేయడం జరుగుతుందన్నారు. తల్లి పాలు వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుంచి ఏడో తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా మా నిధి సభ్యులు ప్రతిరోజు తల్లిపాలు యొక్క విశిష్టతను తెలియజేయడం జరుగుతోందని పేర్కొన్నారు.

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపర్డెంట్ కె.ఎల్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... అనంత తల్లిపాల నిధికి నోడల్ అధికారిగా భాస్కర్ నాయక్, పర్యవేక్షణ అధికారిగా డిప్యూటీ ఆర్ఎంవో డాక్టర్ జి.హేమలత చూసుకోవడం జరుగుతోందన్నారు. తల్లి బ్యాంకు నీది నుంచి ఇచ్చే పాలను ఉచితంగా అందిస్తున్నామన్నారు. తల్లి పాలు ఇవ్వాలనుకున్న దాతలు అనంత మిల్క్ బ్యాంకు 8977768275 ఫోన్ ద్వారా సూచనలు సలహాలు పొందవచ్చు అన్నారు.

మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ

మరో మూడు నెలలే పదవికాలం

కూటమి మెజార్టీతో ముందంజలో..



విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో అధికార మార్పిడి జరుగుతుందా.. మరో మూడు నెలలే పదవికాలం మిగిలి ఉండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. చైర్మన్ తలారి రాజ్‌కుమార్ (వైసీపీ) తొలగింపుతో ఏర్పడిన ఖాళీపై కౌన్సిలర్లు, పార్టీ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. వైస్ చైర్మన్ తిమ్మప్పకు పూర్తి బాధ్యతలు అప్పగిస్తారా, లేక కొత్త చైర్మన్‌ను ఎన్నుకుంటారా.. అనే ఉత్కంఠ నెలకొంది.

చైర్మన్ రాజ్‌కుమార్‌పై వేటు విధులకు తగిన న్యాయం చేయలేదనే కారణంతో, మున్సిపల్ కమిషనర్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం చైర్మన్ రాజ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించింది. దీనిపై వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ నేతను తొలగించడం అన్యాయమని వ్యాఖ్యానించారు.

వైఎస్ఆర్‌సీపీ బలం తగ్గింది : 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 24 వార్డుల్లో 19స్థానాలు వైసీపీ ఖాతాలో పడాయి. టీడీపీ నలుగురు, స్వతంత్రుడు ఒకరు గెలిచారు. అప్పటి ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ నాయకత్వంలో వైసీపీ ఘన విజయం సాధించింది. అయితే 2024లో రాష్ట్రంలో అధికారం మారిన తర్వాత వైసీపీకి చెందిన ఆరుగురు కౌన్సిలర్లు టీడీపీకి మద్దతు ప్రకటించారు. స్వతంత్ర అభ్యర్థి బీజేపీలో చేరి కూటమిలో భాగమయ్యాడు. దీంతో వైసీపీ బలం గణనీయంగా తగ్గిపోయింది.

సమావేశాలపై వివాదం : మున్సిపల్ సమావేశాల నిర్వహణలో అధికార-ప్రతిపక్షాల మధ్య విభేదాలు తలెత్తాయి. చైర్మన్ రాజ్‌కుమార్ అధికార పార్టీకి సహకరించడం లేదన్న ఆరోపణలు వినిపించాయి. వరుసగా మూడు సమావేశాలకు గైర్హాజరైనందున ప్రభుత్వం ఆయనపై చర్యలు తీసుకుంది.

కూటమి మెజార్టీలో... ప్రస్తుతం మున్సిపాలిటీలో కూటమి పార్టీలు మెజార్టీ సాధించాయి. టీడీపీ నలుగురికి తోడు ఆరుగురు వైసీపీ తిరుగుబాటు కౌన్సిలర్లు, ఒక బీజేపీ సభ్యుడు కలిసి 11 మంది అయ్యారు. ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లను కలుపుకుంటే కూటమి సంఖ్య 13కు చేరుతుంది. మొత్తం 24వార్డులున్న మున్సిపాలిటీలో ఇదేమెజార్టీగా పరిగణించబడుతోంది.

చైర్మన్ ఎన్నిక అవుతుందా.. మిగిలిన మూడు నెలల కాలానికి కొత్త చైర్మన్ ఎన్నిక చేస్తారా, లేక వైస్‌చైర్మన్ తిమ్మప్పకే పూర్తి బాధ్యతలు అప్పగిస్తారా..అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. స్థానిక రాజకీయ వర్గాల్లో ఈ చర్చ చురుకుగా సాగుతోంది.

సోత్రీయం భూములపై జీపీఏను రద్దు చేయాలి

- చట్టవిరుద్ధంగా అవినీతికి పాల్పడిన అధికారులను సస్పెండ్ చేయాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: పాపంపేట సోత్రియం భూములపై చేసిన జీపీఏను రద్దు చేస్తూ, చట్ట విరుద్ధంగా అవినీతికి పాల్పడిన రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా రిజిస్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీట్ల రామకృష్ణ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణ స్వామి, జిల్లా సహాయక కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, జె.రాజారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా వేలాదిమంది కుటుంబాలు రూపాయి రూపాయి కూడా బెట్టుకుని ఇంటి స్థలాన్ని విక్రయించి పక్కా గృహాలు నిర్మించుకొని జీవనము కొనసాగిస్తుంటే, నేడు పాపంపేట భూములు ఉన్నాయంటూ రాజకీయ పలుకుబడితో డబ్బును ఎరగా వేసి రిజిస్ట్రేషన్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారుల అండదండలతో అడ్డుగోలుగా, చట్టావిరుద్ధంగా జిపిఎ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చట్టరీత్యా జరిగే పనులు కంటే చట్టవిరుద్ధంగా జరిగే పనులే అధికమని నారాయణస్వామి పేర్కొన్నారు. గత 20రోజులుగా సీపీఐ ఆధ్వర్యంలో పాపంపేట, కళ్యాణ్ దుర్గం రోడ్, విద్యారణ్య నగర్, నడిమి వంక, బళ్లారి రోడ్డు ప్రజలతో కలసి వివిధ మార్గాల ద్వారా జిల్లా కలెక్టర్, జిల్లా రిజిస్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారికి, మండల తాసిల్దార్‌కి, సబ్ రిజిస్ట్రర్లకు ఉద్యమాల రూపంలో తెలియజేస్తున్నప్పటికీ రాజకీయ ప్రమేయంతో ప్రజలకు ఆర్థిక నష్టం కలిగించే విధంగా చట్టాలను చూపిస్తున్నారు తప్ప వారికి న్యాయం చేసిన పాపను పోలేదన్నారు. పాపంపేట ప్రాంతాలలో దాదాపు 932 ఎకరాల సోత్రం భూములు ఉన్నాయన్న విషయం తెలిసిందే. ఈ భూములను బ్రిటిష్ ప్రభుత్వం ఇనాం కింద కొంతమందికి ఇచ్చారు. ఈ సోత్రీయ భూములను వార్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ నామ వ్యవస్థను రద్దు చేయడం జరిగిందన్నారు. అయితే ఈ భూములపై రైతు వారి పట్టాలు పొందిన వారు నెల్లూరు సెటిల్మెంట్ ద్వారా హక్కులు వచ్చిన వారిని నిజమైన అర్హులుగా గుర్తిస్తూ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వీటిని పొందని కొంతమంది సోత్రియం దారులు అడ్డుగోలుగా చేసుకున్న జీపీఏను అడ్డుపెట్టుకొని అక్కడ నివసిస్తున్న ప్రజలను రోజు రోజుకి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, జె.రాజారెడ్డిలు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి, చిన్న ఉద్యోగస్తులు బతుకు తెరువు కోసం ఇక్కడ వచ్చి లక్షలాది రూపాయలు వెచ్చించి స్థలాలు కొనుగోలు చేసి జీవనం కొనసాగిస్తున్నరన్నారు. కొంతమంది తమ పిల్లల భవిష్యత్తు కోసం తమ అవసరాల కోసం స్థలాలు కొని కాళీగా ఉంచుకున్నరన్నారు. వీరందరూ రైతు వారి పట్టాలు పొందిన నెల్లూరు సెంటిమెంట్ ద్వారానే హక్కులు కలిగిన వారి నుండి కొనుగోలు చేసినవారు. 50సంవత్సరాల తరువాత ఇప్పుడు హక్కులు లేని వారు అడ్డ దారుల్లో జీపీఏ చేయించుకొని తమదేనంటూ బోర్డులు నాటి ఇబ్బందులకు భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. గత వారం రోజుల క్రితం ఈ భూమి పరంపరాలను అంతర్గత విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ నేటికీ నోరు మెదపడం లేదన్నారు. మీ అంతర్గత విచారణ వెనుక ఎటువంటివి రాజకీయం దాగి ఉన్నాయో వాటిని బహిర్గతం చేయాలన్నారు. అంతే కాకుండా స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత తన కుమారుడు శ్రీరామ సిద్ధార్థ పేర్లు బలంగానే వినిపిస్తున్నాయన్నారు. ఈ సోత్రియ భూముల విషయంపై మీకు ఎటువంటి లేకపోతే ప్రజల మధ్య కొచ్చి వారితో చర్చించి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. పాపంపేట ప్రాంతంలో జరుగుతున్న భూ అక్రమాలను నిరసిస్తూ శుక్రవారం పాపంపేట జొన్న ఐరన్ మార్ట్ వద్ద పెద్ద ఎత్తున బహిరంగ సమావేశం నిర్వహించబడుతుందని, ఆ సమావేశానికి సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు కె.రామకృష్ణ హాజరవుతారని తెలిపారు. భూ బాధితులందరు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు శ్రీరాములు, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమణయ్య, లింగమయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ సిపిఐ నగర సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు అనంతపురం సిపిఐ మండల సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, రాప్తాడు మండల కార్యదర్శి ఆర్ రవీంద్ర, రాకెట్ల రాము, లోక్సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ సిపిఐ నాయకులు అలిపిర రామాంజనేయులు, చాంద్, బాషా, ప్రసాదు, కుల్లయప్ప, రాజు, ఎల్లుట్ల నారాయణస్వామి, మున్నా, మహిళా సంఘం నాయకురాలు జానకి పాపంపేట భూ పరిరక్షణ నాయకులు గోపాల్ రెడ్డి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వంత ఖర్చులతో యాచకురాలికి చేయూత

విశాలాంధ్ర-పెద్దవడుగూరు: గుత్తి పట్టణంలో గురువారం సీపీఐ సీనియర్ నాయకులు ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి తన స్వంత ఖర్చులతో ఒక యాచకురాలికి గురువారం ఆహారం దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో బలహీన వర్గాలను ఆదుకోవడం ప్రతి మనిషి బాధ్యత అని,సమాజ సేవే నిజమైన రాజకీయ మని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుత్తి కోట సమితి అధ్యక్షులు విజయభాస్కర్ చౌదరి ,రామాంజనేయులు పాల్గొన్నారు.

మంత్రి కేశవ్‌ను సన్మానించిన పంచాయతీ కార్యదర్శులు

విశాలాంధ్ర-బెళుగుప్ప: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను గురువారం ఉరవకొండలో మండల పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ పంచాయతీలను క్లస్టర్ విధానంలో నుంచి తొలగించి స్వయం ప్రతిపత్తి కల్పించడం అలాగే పంచాయతీ కార్యదర్శులు పేరు తొలగిస్తూ పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్‌గా పేరు మార్చడం, అన్ని క్యాటగిరీలలో వారికి కూడా ప్రమోషన్లు కల్పించే విధంగా రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం అభినందనీయమని తెలిపారు. ఉరవకొండ మండల ఎంపీడీఓ రవిప్రసాద్ పరిపాలన అధికారి శంకర్ డిప్యూటీ ఎంపీడీఓ సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దళితుల ఆత్మగౌరవ ర్యాలీ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పెద్దవడుగూరు: న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయిపై దాడి చేయడాన్ని నిరసిస్తూ నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరగబోయే దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజు,ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు రంగస్వామి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన పెద్దవడుగూరులోని గంగమ్మ గుడి ఆవరణంలో కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి ప్రధాన కార్యదర్శి పెద్దలయ్య ఎంఎస్పి కార్యదర్శి సుధాకర్ లాలెప్ప వెంకటేశు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుల పక్షానే పరిటాల కుటుంబం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేట భూ వివాదానికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేద్దామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిటాల శ్రీరాం పేర్కొన్నారు. గురువారం పాపంపేట బాధితులతో సమావేశంలో వారు మాట్లాడుతూ పాపంపేట బాధితుల పక్షానే పరిటాల కుటుంబం వుంటుందని ఎవ్వరూ ఆధైర్యప డద్దన్నారు. గత కొన్ని రోజులుగా ఇక్కడ సామాన్య ప్రజల భూములను, ఇళ్లను మరొకరు కాజేస్తున్నారంటూ వస్తున్న అంశం విదితమే ఈ అంశంపై పరిటాల శ్రీరామ్ బాధితో గతంలో సమావేశం అవడం జరిగింది. చెప్పిన ప్రకారం మరో సారి తన క్యాంప్ కార్యాలయంలో బాధితులు, పాపంపేట పెద్దలతో పరిటాల సునీతతో కలసి సమావేశమయ్యారు. సమస్య పరిష్కారానికి ఏం చేయాలన్న దానిపై సుదీర్ఘంగా చర్చించారు. తాత్కాలికంగా ఈ సమస్యకు పరిష్కారం చూపడం కాదని.. మొత్తం ఇక్కడ నివాసముంటున్న వారందరికీ శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం చేద్దామని పరిటాల శ్రీరామ్ అన్నారు. భవిష్యత్‌లో మరెవరూ ఇది మాది అని వచ్చేందుకు వీలు లేకుండా చేసేలా ముందుకెళ్దామన్నారు. సమావేశం తర్వాత బాధితులకు పరిటాల శ్రీరామ్ ఒక స్పష్టమైన భరోసా ఇచ్చారు. మీరు ఉంటున్న నివాస గృహాలతో పాటు మీరు కొన్న ఖాళీ స్థలాలు మీకే చెందేలా శాశ్వత పరిష్కారాన్ని చూపేలా ముందుకు వెళ్దాం అన్నారు. ఇది పాపంపేట వాసులకు ఇస్తున్న భరోసా అని పరిటాల శ్రీరామ్ తో పాటు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టమైన హామీ ఇచ్చారు. దీనిపై పాపంపేట వాసులు హర్షం వ్యక్తం చేశారు.

వ్యాధుల ప్రబలకుండా తగు చర్యలు..

విశాలాంధ్ర-గుత్తి: మండల పరిధిలో తురకపల్లి గ్రామంలో - మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల వ్యాప్తిని నివారణ లో భాగంగా గురువారం తురకపల్లి గ్రామ పంచాయితీ సెక్రటరీ, పారిశుధ్య కార్మికుల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో తురక పల్లి గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ నివారణ చర్యలు చేపట్టారు. పర్యావరణ పరిశుభ్రత, నీటి నిల్వల నియంత్రణ, దోమల పెరుగుదలను అరికట్టే దిశగా ప్రతి ఇంటి వద్ద పరిశుభ్రత పాటించడం, నీరు నిల్వ లేకుండా చూడడం వంటి అవగాహన కల్పించారు.

గ్రామాభివృద్ధికి కృషి : ఎంపీడీవో

విశాలాంధ్ర-రాప్తాడు: మండల కేంద్రం రాప్తాడును అన్ని విధాలా అభివృద్ధికి చేయడానికి ప్రజా ప్రతినిధుల సహకారంతో కృషి చేస్తున్నామని ఎంపీడీఓ బి.వి జయలక్ష్మి అన్నారు. గురువారం రాప్తాడు గ్రామ పంచాయతీలో కొత్తగా నిర్మిస్తున్న సీసీ రోడ్డును, నీలకంతేశ్వర స్వామి దగ్గర నూతనంగా నిర్మించిన రచ్చకట్టను పరిశీలించారు. శేఖర్ ఇంటి దగ్గర నుండి 44వ జాతీయ రహదారి వరకు నూతనంగా నిర్మించనున్న మురుగుకాలువ, సీసీ రోడ్డు స్థలాన్ని సందర్శించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మిస్తామన్నారు.కన్వీనర్ పంపు కొండప్ప, గ్రామీణ నీటి, పారిశుధ్య శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వరలక్ష్మి, సర్పంచ్ సాకే తిరుపాలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సరస్వతి, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 31, అక్టోబరు 2025

ఉద్యోగుల నిర్లక్ష్యంపై సీపీఐ ఆగ్రహం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. గ్రామీణ ప్రజలు తమ వివిధ పనుల కోసం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాల యాలకు రావాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ సేవలను గ్రామాల్లోనే అందించే ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. అయితే, ప్రస్తుతం మండలంలోని పలువురు సచివాలయ ఉద్యోగులు గత ఏడాదికాలంగా సకాలంలో విధులకు హాజరుకావడం లేదని, వచ్చినా కార్యాలయాల్లో ఉండకుండా తరచుగా బయటకు వెళ్తున్నారని తెలిపారు. దీంతో ప్రజలు తమ పనుల కోసం సచివాలయాలకు వచ్చి గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండలంలో ఎంపీడీవో పోస్టు ఖాళీగా ఉండడం వల్ల, ఇన్చార్జ్ ఎంపీడీవోల ఆధ్వర్యంలోనే వ్యవహారాలు సాగుతున్నాయని, పర్యవేక్షణ లోపంతో సచివాలయ సిబ్బంది నియంత్రణ తప్పి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇకపోతే ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటి వరకు ఒక్క ఆధార్ క్యాంప్ కూడా నిర్వహించకపోవడం దారుణమని శ్రీనివాసులు విమర్శించారు. సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో త్వరలోనే ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-తలుపుల: మండలం పరిధి లో ఉన్న నవంబర్ 1న పెద్దన్నవారిపల్లి గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లబ్ది దారులకు వద్దకు నేరుగా పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమానికి సీఎం చంద్రబాబునాయుడు విచ్చేయుచుండగా పెద్దన్నవారిపల్లి గ్రామంలో గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడతారు. హెలీ ప్యాడ్ స్థలాన్ని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించారు.

జిల్లా ఆర్థిక ప్రగతికి పరిశ్రమల స్థాపన అవసరం

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లా ఆర్థిక ప్రగతికి పరిశ్రమల స్థాపన ఎంతో అవసరమని అధికారులందరూ సమన్వ యంతో కృషి చేయాలని కలె క్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశిం చారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పరిశ్రమల స్థాపన సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమ తులకు వచ్చిన దరఖాస్తులను సమీక్షించా రు. పెట్టుబడి రాయితీ క్రింద 17 పరిశ్ర మలకు గాను రూ.12.46 కోట్లు మంజూరు అయిందని, అమ్మకం పన్ను రాయితీ క్రింద రూ.1.10 కోట్లు, టెక్స్టైల్స్ పాలసీ క్రింద వడ్డీ రాయితీ రూ.16.18 లక్షలు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. వచ్చే నవంబర్లో 14,15 తేదీలలో విశాఖలో జరిగే పార్టనర్షిప్ సమ్మిట్ కు సంబంధించి అవగాహన ఒప్పందాలు భూమి పూజలు ప్రారంభోత్సవాలు గురించి చర్చించారు. జిల్లాలో ప్రారంభోత్సవాలకు 5 పరిశ్రమలు, భూమి పూజకు 7 పరిశ్రమలు గురించి సమీక్షించారు. ఏపీఐఐసీకి సంబంధించిన పరిశ్రమల ప్రగతి గురించి చర్చించారు. ఈ సమావేశంలో పరిశ్రమల జనరల్ మేనేజర్ నాగరాజు, జోనల్ మేనేజర్ నాగ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సమత, విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ, డి ఆర్ డిఏ పిడి నరసయ్య, ఎల్డి ఎం.రమణ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీతో యూరియా పంపిణీ

సొసైటీలో అన్ని ఎరువులు లభ్యం..

విశాలాంధ్ర - అగళి : స్థానిక సింగల్ విండో సొసైటీలో గురు వారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి మండలంలోని రైతు లకు సబ్సిడీతో యూరియాను జడ్పిటిసి ఉమేష్, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి,డైరెక్టర్ శివప్ప, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, పంపిణీ చేశారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో జడ్పిటిసి ఉమేష్,సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, తెదేపా మండల కన్వీనర్ డి.తిప్పేస్వామి,సింగల్ విండో డైరెక్టర్ శివప్ప, మడకశిరా మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శిల్ప కెంచుయాదవ్, శివరాములు,చేతులు మీదుగా రైతులకు యూరియా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయానికి 280 యూరియా బస్తాలు వచ్చాయని కేంద్ర ప్రభుత్వం రూ.1940 సబ్సిడీ పోను 280 రూపాయలకే రైతులకు ఎరువులు పంపిణీ చేస్తుందన్నారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ సీఈవో బోజన్న, మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, ఎంపిపి రేణుకకామరాజు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్,వైస్ ఎంపీపీ గాయిత్రి హేమంతరాజు, సర్పంచు లు,మాజీ సర్పంచులు, ఎంపిటిసీలు,టిడిపి కార్యకర్తలు,సింగల్ విండో సొసైటి సిబ్బంది మనోజ్, మధు,నరసింహమూర్తి, చిట్టి,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీకి ఎంపికైన కోగిర విద్యార్థి

విశాలాంధ్ర-రొద్దం: రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని అమరావతిలో మాక్ అసెంబ్లీకు విద్యార్థులను ఎంపిక చేయడంలో భాగంగా పెన్నెంకొండలో నిర్వహించిన ఐదు మండలాల విద్యార్థులలో నియోజకవర్గం సాయి వ్యాసరచన వకృత్వ క్విజ్ పోటీలు నిర్వహించి నిర్వహించారు. ఈ పోటీలో కోగిర జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి జయవర్ధన్ ప్రథమ స్థానంలో ఎంపిక కావడంతో డివై ఈవో రెడ్డప్ప, ఎంఈవోలు రాఘవయ్య సుధాకర్ విద్యార్థిని అభినందించారు.

సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యం అని డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణములోని ఋషి విద్యాలయ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న నిహాస్వీ, వేదశ్రీ, తన్విత రెడ్డి, తన్వి ప్రియ, బహుళిక రెడ్డి, నోవిక, వర్షిక,, సహస్రలు.. రైతు జీవితం -పల్లె జీవనం అన్న సెమినార్లో అద్భుతంగా మాట్లాడినందుకు పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి ,ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్, సిఏవో రవీంద్ర పిల్లలను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక స్పృహ చాలా ముఖ్యము అన్నారు. అదేవిధంగా సమాజం పట్ల అవగాహన కల్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మారుతి, ఏవో రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేస్తా : మల్లికార్జున

విశాలాంధ్ర - చిలమత్తూరు: ప్రియతమ శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర సమక్షంలో గురువారం చిలమత్తూర్ ఐటీడీపీ అధ్యక్షులుగా కాపు చన్నంపల్లి కె మల్లికార్జునను ఎంపిక చేశారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలయ్యకు, వ్యక్తిగత కార్యదర్శులకు మండలంలోని టీడీపీ నాయకులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఐటీడీపీ అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు నావంతు ఎల్లవేళలా పార్టీకి కృషి చేస్తానని తెలిపారు.

విద్యార్థులకు మెడల్స్ అందజేత

విశాలాంధ్ర-పెనుకొండ: స్కూల్ గేమ్స్‌లో భాగంగా, పెనుకొండ జోనల్ లెవెల్ క్రీడా పోటీలు ,గవర్నమెంట్ స్కూల్ క్రీడా మైదానంలో జరుగుతున్నాయి. ఇందులో 14 మండలాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు అండర్-14 -17 పాల్గొన్నారు. ఈ క్రీడలలో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు దాదాపుగా 300మందికి మెడల్స్‌ను యుటిఎఫ్ పెనుకొండ జోన్ స్పాన్సర్ చేయడం జరిగింది. అందుకు సంబంధించిన నగదును జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ అయినటువంటి లక్ష్మీనారాయణకి అందజేశారు, విద్యార్థులకు మెడల్స్ అందజేసినందుకు యుటిఎఫ్ సభ్యులకు గేమ్స్ సెక్రెటరీ అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి,ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు నారాయణస్వామి మరియు నరేష్ కుమార్ సభ్యులు వెంకటేష్, శివయ్య పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలలో తలమర్ల విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర - కొత్తచెరువు : నియోజకవర్గస్థాయి వ్యాసరచన, వకృత్వ క్విజ్ పోటీలను నిర్వహించగా వ్యాసరచనలో కొత్తచెరువు మండలం తలమర్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని పదవ తరగతి నిషిత ఎంపికైనట్లు ఎంఈవో 2 బొల్లె ప్రసాదు తెలిపారు. రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని పుట్టపర్తి, కొత్తచెరువు ,బుక్కపట్నం, నల్లమాడ, అమడగూరు మండలాల విద్యార్థులు గతంలో మండల స్థాయిలో గతంలో ఎంపికైన వారికి రాష్ట్రస్థాయిలో ఎంపిక చేయడానికి ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో నియోజకవర్గ స్థాయిలో వ్యాసరచన పోటీలలో ఆ విద్యార్థిని ప్రతిభ కనబరిచినందున రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26న అసెంబ్లీకి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ వన్ ఖాదర్ వలీ, ఎంఈఓ 2 బొల్లె ప్రసాద్, విశ్రాంత వెంకటరత్నం. న్యాయ నిర్ణేతముగా,ఎస్ ఆస్మా, సరస్వతి వ్యవహరించారు.పుట్టపర్తి,కొత్తచెరువు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్రలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గుడిబండ : మండల పరిధిలోని రామయ్యనహట్టి గ్రామంలో వెలిసిన శ్రీ చిత్రలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిoచారు.మహిళలు హారతులతో ఊరేగింపుగావెళ్లి చిత్రలింగేశ్వ రస్వామి వారికి వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడిని తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువతీ యువకులు పెద్దలు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు బాగా ఆలరించాయి. అనంతరం అన్నదానం నిర్వహించారు.

పుట్టపర్తి పురపాలక సంఘము
"ఇ" ప్రోక్యుర్ మెంట్

టెండర్ నోటీస్ నెం.55/2025/E1 తేది : 30-10-2025
క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలవడమైనది

పని పేరు పనుల సంఖ్యా	అంచనా మొత్తము	
15th FC	1నెం.	15.00 లక్షలు

ఆన్ లైన్‌లో షెడ్యూల్ డౌన్ లోడింగ్ ప్రారంభం తేది :31-10-2025 ఉ॥ 10.30 గం॥లకు
ఆన్ లైన్‌లో షెడ్యూల్ డౌన్ లోడింగ్ చివరి తేది :07-11-2025 సా॥ 5.00 గం॥లకు
బిడ్ చివరి తేది :07-11-2025 సా॥ 5.30 గం॥లకు
తదుపరి వివరములకు "ఇ" ప్రోక్యుర్ మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.
ఆఫీసు చిరునామా : కమీషనర్, పుట్టపర్తి పురపాలక సంఘము,ఫోన్ నెం :9515133115
Note : Any Addendum/Corrigendum/Bid clarification/Time Extention shall be issued on the website only .no separate process Notification shall be issued.

కమీషనర్,
పుట్టపర్తి మునిసిపాలిటి

కౌన్సిల్ బాయ్‌కాట్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో అజెండాకు సంబంధించిన 23 అంశాలను చదవక ముందే, కౌన్సిలర్లు అడ్డుకొని, తొలుత టేబుల్ అజెండానుపై చర్చ జరపాలని మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణను కోరగా, కూడదు మొదట 23 అంశాలపై చర్చ జరగాలని, ఆ తర్వాతనే చట్టం ప్రకారం చర్యలు తీసుకొని న్యాయం చేస్తామన్న తెలపడంతో, అజెండాను తాము తీర్మానించాము అని కౌన్సిలర్లు తెలపడంతో, అటు కౌన్సిలర్లు, ఇటు మున్సిపల్ కమిషనర్ తో పాటు అధికారులు కూడా బాయ్కాట్ చేసి వెళ్లిపోవడం జరిగింది. తొలుత మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి మాట్లాడుతూ కౌన్సిల్ సమాచారాన్ని మూడు రోజులు ముందుగా తెలపాలని ఎన్నో సమావేశాల్లో తెలిపిన కూడా అధికారులుగా మీరు ఎందుకు స్పందించడం లేదని వారు నిలదీశారు. అంతేకాకుండా తాము ఇచ్చిన టేబుల్ అజెండాను చర్చించాలని, ఇది ప్రజలకు సంబంధించిన విషయం అని తెలిపిన కూడా అధికారులు ఎందుకు స్పందించడం లేదని, దీని వెనుక ఎన్డీఏ కూటమి నాయకుల అస్తముందా.. అని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అజెండా ఆమోదముకు తాము అడ్డు కాదని, పట్టణ అభివృద్ధికి అడ్డు కాదని, అజెండాకు ముందు పట్టణ సమస్యలు మాట్లాడితే తప్పు.. అని అధికారులను వారు నిలదీశారు. అంతేకాకుండా చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ జయరాం రెడ్డి, కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి, కౌన్సిలర్ లు మాసపల్లి సాయికుమార్, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కుక్కల ఆపరేషన్ కొరకు 18 లక్షలు ఖర్చు చేశారని, ఆ ఖర్చుకు లెక్క చెప్పరా.. ఎన్ని కుక్కలకు వైద్యం చేశారు. అన్న వివరాలు మీరు ఎందుకు చెప్పడం లేదు అని వారు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఇకపోతే పట్టణంలో వీధి లైట్లు, తాగునీటి సమస్య, తదితర సమస్యలను ఎప్పుడు చర్చించిన దానికి పరిష్కారం ఎందుకు అధికారులు చూపడం లేదో అని వారు మరోసారి అధికారులను ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధర్మవరమును ఎంతగానో అభివృద్ధి చేసి మంచి గుర్తింపును ప్రజల వద్ద పొందారని, అటువంటి మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకల ప్రసీని ఎందుకు మీరు తొలగించాలని వారు ప్రశ్నించారు. మరి టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఫ్లెక్సీలు ఇప్పటివరకు సమయం అయిపోయిందని అయినా కూడా ఫ్లెక్సీలు ఎలా కొనసాగుతున్నాయని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా ఎక్కడబడితే అక్కడ అతి పెద్ద ఫ్లెక్సీలు పెట్టడం మీకు సమంజసమేనా.. ఆ ఫ్లెక్సీలు కట్టినవాళ్లు మున్సిపల్ కార్యాలయానికి చలానా కట్టారా.. ఎంత కట్టారు అన్న వివరాలను అధికారులు అడిగినా కూడా వారి నుండి సమాధానం లేకపోయింది అని వారు తెలిపారు. ఇక టేబుల్ అజెండాలో ఎమ్మెల్యే కేతిరెడ్డి హయాంలో 12,000 మందికి ఇంటి స్థలము మంజూరు చేయడం జరిగిందని, కొనుతురు లేఔట్‌లో 1834, రేగాటిపల్లి లేఔట్ లో 2905, పోతుల నాగేపల్లి లేఅవుట్ లో 6494 మందికి ఇంటి స్థలాలు ఇప్పించడం జరిగిందని వారు గుర్తు చేశారు. కానీ వారికి కావలసిన గ్యాస్ సర్వీస్ కొరకు పిల్లల చదువులకు అవసరమైన ఆధారు చిరునామా ఒక అడ్రస్ కావాలి అంటే ఆ కాలనీలను మన మునిసిపల్ పరిధిలోనికి కలుపుకొని వారికి కల్పించి అన్ని వార్డులతో సమానంగా ఓటర్లు ఉండే విధంగా అవసరమైతే వార్డులతో సమానంగా వార్డుల సంఖ్య పెంచాలని తెలిపారు. డిలిమిటేషన్ చేసి ఆ ప్రాంతాలకు మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు. ఇటువంటి ఈ టేబుల్ అజెండాను చైర్మన్గా, కౌన్సిలర్లుగా మేము అడగడం తప్పు.. ప్రజలకు మేము ఏం సమాధానం చెప్పాలి అని అడిగారు. మొత్తం మీద కౌన్సిలర్లకు కమిషనర్లకు మాటల యుద్ధం అధికం కావడంతో అధికారులు తయారుచేసిన అజెండాను తాము తిరస్కరిస్తున్నామని, ఇందుకు తాము బాయ్కాట్ చేస్తున్నామని వారు వెళ్ళిపోయారు. తదుపరి చేసేది లేక అధికారులు కూడా బాయ్కాట్ చేసి వెళ్లిపోయారు. కౌన్సిల్ సమావేశానికి ముందే కమిషనర్ను అధికారులను చైర్మన్ ను కౌన్సిలర్లు చైర్మన్ ఛాంబర్ లోకి పిలిపించుకొని పోతుల నాగేపల్లి, కొనుతురు, రేగాటిపల్లి కాలనీలను మున్సిపాలిటీ లోకి చేర్చేలా అజెండాలో ఎందుకు పొందుపరిచారని వారు అడిగారు. కౌన్సిల్ సమావేశంలో టిపిఓ ఎందుకు హాజరు తెలిపారు. ప్రతి కౌన్సిల్ సమావేశానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరైనప్పుడే పట్టణములోని సమస్యలు సులభతరంగా చర్చించే అవకాశం ఉంటుందని తెలిపారు. 11 గంటలకు సమావేశం కావలసిన కౌన్సిల్ సమావేశం 12 గంటలకు మొదలైంది. కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని కౌన్సిలర్లు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ విభాగంలోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పోటీలలో కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర-నంబులపూలకుంట: కదిరి బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ఎస్జిఎఫ్ డివిజనల్ స్థాయి అండర్-17 కబడ్డీ, యోగా బాలికల క్రీడా పోటీలలో ఎన్‌పి కుంట కెజిబివి పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరచారు. కబడ్డీ విభాగంలో కేజీబీవీ విద్యార్థినులు పి.మహేశ్వరి, ఎస్. మమత ఆకట్టుకునే ఆటతీరుతో మెరుస్తూ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్వో రిహానా, సిబ్బంది, కోచ్‌లు విద్యార్థినులను అభినందించారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

చోళసముద్రంలో పౌరహక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి మండలం చోళసముద్రం ఎస్సీ కాలనీ నందు గురువారం సాయంత్రం పౌరహక్కుల దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన, అంటరానితనం నేరం, మహిళల హక్కులు, కార్మిక చట్టాలు, అల్లరి మూకలు చేసే నేరాలను నియంత్రిచడం, అసాంఘీక కార్యకలాపాలను ప్రేరేపించే వారిపై చర్యలు తదితర అంశాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపిడిఓ నరసింహమూర్తి, ఏయస్ఐ నారాయణ, పంచాయితీ కార్యదర్శి వెంకటబాజ్జి, ఉపాధ్యాయులు. గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిభిరం

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి మండలంలోని శిరివరం గ్రామం కమ్యూనిటీ హాల్ నందు హిందూపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరంను గురువారం ఉదయం నిర్వహించారు. కంటి పరిక్షలను డాక్టర్లు సుబ్బారావు. గోవర్ధన్రెడ్డి పరీక్షించారు. ఈ క్యాంపులో 60 మందికి కంటి 'వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 22 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించినట్టు డాక్టర్ గోవర్ధన్రెడ్డి తెలిపారు. ఆపరేషన్ల కోసం ఎంపికైన వారిని నవంబరు 1వ తేది కడపలోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించి అక్కడవారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కల్యాణ్కుమార్. కార్యదర్శి శ్రీధర్ గౌడ్, తిమ్మారెడ్డి. గ్రామ పెద్దలు క్రిష్ణప్ప. గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో వనరుల పెంపుకు శిక్షణ

విశాలాంధ్ర-బుక్కపట్నం: గ్రామపంచాయతీలలో వనరుల పెంపుపై ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో గురువారం సర్పంచులకు, గ్రామ కార్యదర్శిలకు, డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పంచాయతీలో సొంత వనరుల ఏ విధంగా సమకూర్చుకోవాలని అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాలలో హౌస్ టాక్స్, వాటర్ ట్యాక్స్,పంచాయతీ అభివృద్ధికి దోహదపడాలని, సొంత ఆదాయ మార్గా లను పెంచుకోవడం ద్వారా పంచాయతీలను అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు . కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో అర్బన్ సీఐ శివరాముడు ఆధ్వర్యంలో పోలీసులు రాత్రి వేళల్లో డ్రింక్ అండ్ డ్రైవ్ వెహికల్ చెకింగ్ నిర్వహించారు. పట్టణంలో వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. వాహనాలను ఆపి బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించినట్లు తేలిన వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ శివరాముడు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

ఆచూకీ తెలపండి : ఎస్సై శ్రీనివాసులు

విశాలాంధ్ర-ధర్మవరం: అక్టోబర్ 28వ తేదీ రాత్రి సుమారు 7.00 గంటల సమయంలో ధర్మవరం నుండి బత్తలపల్లి వెళ్ళు రోడ్‌లో గొట్లూరు గ్రామం బిందెల ఫ్యాక్టరీ వద్ద ఒక గుర్తు తెలియని వాహనం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి, వయసు సుమారు 50-55 సంవత్సరాలును గుద్ది అక్కడ నుండి వెళ్ళిపోయినది అని, ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయినాయి అని, వెంటనే సదరు వ్యక్తిని చికిత్స నిమిత్తం అక్కడ నుండి అంబులెన్స్‌లో అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడమైనది అని,చికిత్స పొందుతూ అక్టోబర్ 30ఉదయం అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రి నందు మృతి చెందాడని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం అతని శవము అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ రూము నందు కలదు అని, చనిపోయిన వ్యక్తి వయసు సుమారు 50-55 సంవత్సరాలు ఉంటాయని, బ్లూ కలర్ రైన్ కోట్, తెలుపు రంగు ఫుల్ షర్ట్, బ్లూ కలర్ ప్యాంటు, కాఫీ కలర్ కట్ డ్రాయర్ వేసుకొని ఉండి బట్టలు మాసి ఉన్నవి అని తెలిపారు. అతని తలపై, గడ్డంపై సుమారు 1ఇంచు తెలుపు , నలుపు వెంట్రుకలు కలవు, అతని వద్ద పేరు వివరాలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదు అని తెలిపారు. అతని గురించి వివరాలు ఏమైనా తెలిస్తే రూరల్ సీఐ 9440796832 లేదా ఎస్సై 9440796834 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా వారు తెలిపారు.

సత్యసాయి జయంతి ఉత్సవాలకు మంత్రులతో కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-పుట్టపర్తి : సత్యసాయి జయంతి ఉత్సవాలు సజావుగా జరగడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆరు మంది మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయడం పట్ల స్థానిక శాసనసభ్యురాలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కమిటీ చైర్మన్‌గా రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సభ్యులుగా మంత్రులు పయ్యావుల కేశవ్, సత్య కుమార్ యాదవ్, సవిత, కందల దుర్గేష్, ఆనం రామనారాయణ రెడ్డిని ప్రభుత్వం నియమించినట్లు ఆ ప్రకటనలో తెలిపారు. శతజయంతి ఉత్సవాలు ప్రారంభం నుంచి ముగిసే వరకు ఈ కమిటీ పర్యవేక్షిస్తుందన్నారు. ఈ ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా జరపడానికి తగిన నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. ప్రభుత్వపరంగా మందిరం బయట మౌలిక సదుపాయాలు, రవాణా, విద్యుత్, త్రాగునీరు తదితర అంశాలపై ఈ కమిటీ పర్యవేక్షించనుంది.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని కే.హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విద్యార్థులచే గొట్లూరు గ్రామంలో ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం నవంబర్ 4వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛ భారత్ - పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా గొట్లూరు గ్రామంలోని ఆర్చ్ మెయిన్ రోడ్ నుండి వేణుగోపాల స్వామి ఆలయం వరకు, సచివాలయం ప్రాంగణం, అంబేద్కర్ భవనం చుట్టుపక్కల వున్న చెత్త చెదారం, వ్యర్థ పదార్థాలు, పిచ్చి మొక్కలు తొలగించి, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఎ.కిరణ్ కుమార్, యం. భువనేశ్వరి, ఎం.పుష్ప, బి.ఆనంద్, సరస్వతమ్మ, నల్లమ్మ, తదితర అధ్యాపక, అధ్యాప కేతర బృందం,ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ ర్యాలీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అమడగూరు : దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నవంబర్ 1న హైదరాబాద్‌లో జరగనున్న దళితుడ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని అమడగూరు మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గంగుల పిలుపునిచ్చారు. గురువారం అంబేద్కర్ సర్కిల్ వద్ద మండల ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, జస్టిస్ గవాయ్‌పై చెప్పుల దాడి దళిత సమాజంపై జరిగిన దాడిగా పేర్కొన్నారు.దళితుల గౌరవాన్ని దిగజార్చే ప్రయత్నాలను ఖండిస్తూ, సామాజిక న్యాయానికి అండగా ప్రతి దళితుడు, ప్రతి మద్దతుదారు ఈ నిరసనలో పాల్గొని ఆత్మగౌరవ గళం వినిపించాలన్నారు. ఈ ర్యాలీ చరిత్రాత్మక మైలురాయిగా నిలవాలని ఆకాంక్షించారు.

ఉజ్వల పథకంను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ ఆదేశాల మేరకు లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ పరిధిలోని ప్రజలు ఉచిత ఉజ్వల పథకంను సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీ ఎంటర్ప్రైజెస్, హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీదారులు గోవింద చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హతగల వారందరూ కూడా మా కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. తదుపరి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి ప్రకారం విచారణ జరిపి, అర్హత ఉంటే సత్వరమే ఉచిత ఉజ్వల పథకంను అనుమతిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు మా కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

ద్విచక్ర వాహనాల కేసులో నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర - హిందూపురం : ఎస్పీ సతీష్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, హిందూపురం డి.ఎస్.పి కె.వి. మహేష్ పర్యవేక్షణలో, హిందూపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అంజినేయులుతోపాటు సిబ్బంది చౌకగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో భాగంగా, ద్విచక్ర దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి మొత్తం 11మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పి కె.వి మహేష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, తూము కుంట చెకపోస్ట్ వద్ద సీఐ. అంజినేయులు వాహన తనిఖీలు చేపడుతుండగా, ఒకే బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరిని ఆపి వాహన పత్రాలు అడుగా, వారు ఎటువంటి రికార్డులు చూపించలేకపోవడంతో అనుమానం కలగగా, విచారణలో సదరు బైకును రామచంద్రాపురం గ్రామంలో దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారు. తదుపరి ప్రశ్నించగా, ఇంకనూ 10 టూ వీలర్లు రామచంద్రాపురం గ్రామంలో వారి ఇంటి పక్కన ఉన్న ఎడ్జ్ లో దాచి వుంచినట్లు వెల్లడించారు. నిందితులైన మోక్షిత్, ఇబ్రహీం, ద ఫిక్‌లను అరెస్టు చేశామన్నారు. ఎస్పీ సతీష్ కుమార్ క్రైమ్ సిబ్బందిని, సిఐని అభినందించారు.

నేడు ఆరోగ్య శాఖ మంత్రి ధర్మవరంకు రాక



విశాలాంధ్ర-ధర్మవరం: భారతదేశపు ఉక్కుమనిషి జాతి సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 31వ తేదీ శుక్రవారం ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరవు తున్నట్లు నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉత్సవాలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ ఐక్యత దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా మంత్రి రానున్నట్లు వారు తెలిపారు. ధర్మవరం పట్టణంలో ఐక్యత ర్యాలీ కూడా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలు, ఎన్డీఏ నాయకులు, పాల్గొనాలని వారి విజ్ఞప్తి చేశారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాలు పరిశీలన

విశాలాంధ్ర-గోరంట్ల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో 2024 - 2025 సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది, అందులో భాగంగా గోరంట్ల మండలంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాల, న్యూ మాంటి సోరి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు పరిశీలనకు శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ నుండి అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్స్ లాజర్, డి వై ఈఓ జాన్ రెడ్డప్ప గోరంట్ల మండల కేంద్రంలోని పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా గురువారం పరిశీలించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 31, అక్టోబరు 2025

శిథిలావస్థలో అంగన్‌వాడీ కేంద్రం

విశాలాంధ్ర - విడపనకల్లు: మండల కేంద్రంలోనీ సెంటర్-2 అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు సురక్షితమైన, ఆరోగ్య కరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు ప్రభుత్వం, అధికా రుల నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరుకుం టున్నాయి. అంగన్వాడీ కేంద్రం నిర్వహణ సరిగ్గా లేక శిథిలావస్థలో అంగన్‌వాడీ కేంద్రం. మరమ్మ తులు చేయించకుంటే ప్రమాదమే చిన్నారు లకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించా ల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరుకుంటు న్నాయి. శిథిల భవనాల్లో చిన్నారులను ఉంచడం వలన ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు అధికంగా ఉన్న అది, కారులు మాత్రం తమకేమి పట్ట నట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరో పణలు వినిపిస్తున్నాయి. భవనాల మరమ్మతులతో పాటు నూతన భవనాల నిర్మాణం కోరకు ప్రభుత్వం నుంచి సకాలంలో నిధుల అందకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో చిన్నారుల తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రానికి చిన్నారులను పంపించడానికి భయాందోళనకు గురి అవుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పప్పుశనగ విత్తనాలు ఇవ్వాలి : మాజీ మంత్రి

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డిల ఆధ్వర్యంలో రైతన్నలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్ మాట్లాడుతూ రైతులను కూడా ప్రభుత్వం నిలువు నా ముంచిందని ఇంతవరకు పప్పు చేనుగా విత్తనాలు రైతులకు సరఫరా చేయలేదని మండిపడ్డారు. పప్పుశనగ విత్తనాల పంపిణీపై వ్యవసాయ అధికారులు స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. ఏపీ సీడ్స్ వారికి శైలజానాథ్ ఫోన్ కాల్‌లో మాట్లాడి రైతన్నలకు పప్పు శనగ పంపిణీ ఎందుకు చేయలేదని ప్రశ్నించడంతో వ్యవసాయ అధికారులు ఇండెం ట్ ఏపంపలేదని సమాధానం ఇచ్చారని, వ్యవసాయా ధికారులకు రైతులంటే ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతో ందన్నారు. తూతూ మంత్రంగా పంట నమోదు ప్రక్రియలు చేపట్టి రైతన్నలకు లబ్ధి మాత్రం శూన్యం మన్నారు. రైతన్న లకు రాయితీతో విత్తన పప్పుశనగ పంపిణీ చేయకుండా తీవ్ర జాప్యం చేస్తున్న కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానంపై ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తాం

విశాలాంధ్ర-కొత్తచెరువు: పుట్టపర్తి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ప్రభుత్వపరంగా తమ వంతు కృషి చేస్తామని. మాజీ మంత్రి రఘునాథరెడ్డి తెలిపారు. కొత్త చెరువులోనే మార్కెట్ యార్డ్‌ను గురువారం ఆయన పరిశీలించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ డైరెక్టర్లు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఇక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కారం చేస్తామని సూచించారు ప్రధాన రహదారికి మార్కెట్ యార్డ్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అలాగే ఏసీ గోడౌన్ అర్ధాంతంగా ఆగిపోయిన దాన్ని వీటికి ప్రభుత్వంతో నిధులు మంజూరు చేయించి త్వరతిగతిన పూర్తి చేయిస్తామన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఇక్కడ నిర్వహించాల్సిన అభివృద్ధి పనుల గురించి పాలక మండలికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నిజాం వలి , జయశ్రీ, నంజప్ప, హేమావతి, సుధీర్, సురేష్, మస్తానమ్మ ,ప్రవీణ్, గోపీనాథ్ రెడ్డి, కిలారి శ్రీనాథ్, నాగరత్న, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల పోటీలు శారీరిక దృఢత్వాన్ని పెంచుతాయి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నందు శుక్రవారం ప్రారంభ మైన డివిజన్ లెవెల్ క్రీడల పోటీలను సందర్శించిన హిందూపురం ఎంపీ పార్థసారథి ఆయన ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల పోటీలలో గెలుపు ఓటములు సహజమని గెలిచినవారు ఆనందపడక ఓడిపోయిన వారు కృంగిపోకుండా గెలుపు ఓటములు సహజంగా తీసుకోవాలని ఓటమి చెందిన వారు రేపు గెలుచుటకు మార్గదర్శనమవుతుందని అలాగే విద్యార్థులకు క్రీడల పోటీలు మానసిక దృఢత్వాన్ని శారీరక దృఢత్వాన్ని పెంచి విద్యార్థులు ఆరోగ్యపరంగా చదువులో రాణించుటకు బాగా ఉపయోగపడతాయని తెలియజేశారు. శుక్రవారం జరిగిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎంపీ పార్థసారథి మెడల్స్ ను ప్రశంసా పత్రాలను అందజేశారు. శుక్రవారం మొత్తం పెనుకొండ డివిజన్ నందు 13 మండలాల నుంచి దాదాపుగా అండర్ 14, 17, విద్యార్థిని విద్యార్థులు 940 మంది క్రీడా పార్టీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి రమేష్, మండల విద్యాశాఖ అధికారి ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య, తెదేప నాయకులు నరసింహులు ,దేవా నరసింహప్ప, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుష్ప్రభావాలతోనే వింత ప్రవర్తన

విశాలాంధ్ర - హిందూపురం : కొంతమంది మత్తు పానీయాల అలవాటు ఉండగా, ఆపై ఉన్నఫలంగా మానేయడం ద్వారానే వారు వింతగా ప్రవర్తించే అవకాశం ఉందని, జిల్లా వైద్య ఆరోగ్యాశాఖధికారి డాక్టర్. ఫైరోజా బేగం అన్నారు. గురువారం హిందూపురం ప్రభుత్వ అస్పత్రిని ఆకస్మిక తనిఖీలో భాగంగా, చికిత్స పొందు తున్న భాదితులతో, వారికి కలిగిన ఇబ్బందులను గురించి, వారు ప్రవర్తించిన తీరు గురించి మెడికల్ సుపెరిడెంట్ డాక్టర్. అన్నపూర్ణ, సైక్రియాటిక్ వైద్యురాలు డాక్టర్. జీవనతో పాటు భాదితులను అడిగి తెలుసుకున్నారు. మత్తు అలవాట్లు మానుకోవడంతో కొన్ని వింత లక్షణాలు కలుగుతాయని విసుగు, చికాకు, నిద్రలేమి, ప్రవర్తనలో మార్పు తదితర సమస్యలు కలుగవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్. జీవన తెలిపారు.

మెలకువలతో కూడిన విద్యను అందించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: విద్యార్థులకు మెలకువలతో కూడిన విద్యను ఉపాధ్యాయులు అందించాలని. జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప ,తెలిపారు. మండల పరిధిలోనే బండ్లపల్లి, చనరాశి పల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన గురువారం ఆకస్మికంగా తనికి నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులతో ఆయన ముఖాముఖిగా మాట్లాడే సిలబస్ గురించి వారి ప్రోగ్రెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ ఏ వన్. ఎఫ్ ఏ టు. పరీక్షలలో విద్యార్థులు సాధించిన అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదువుకొని పరీక్షలకు సిద్ధం కావాలన్నారు ఉపాధ్యాయులు సిలబస్ ను త్వరతిగతనం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయచంద్ర, ఉపాధ్యాయులు మాణిక్యం ఇసాక్, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో కల్తీకల్లు ఏరులై పారుతుంది

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో, కల్తీ కల్లు ఏరులై పారుతుందని, ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చేలగాటమాడుతున్నదని, పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో కల్తీ కల్లుపై, హిందూపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ టీఎన్. దీపిక పత్రిక సమావేశంలో తెలిపారు. వారు మాట్లాడుతూ, హిందూపురం రూరల్ మండలం చౌలూరు గ్రామానికి చెందిన 15మంది బుధవారం కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురి అయ్యారని, వారి ఆరోగ్యం విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వారిని బెంగళూరుకు తరలించారని, కల్తీ కళ్ళు తాగి అనారోగ్య పాలైన వారికి వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రహదారి ఏర్పాటుకు భూమి పూజ..

విశాలాంధ్ర - చిలమత్తూరు: మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీ కమ్మయ్య గారి పల్లి గ్రామానికి ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో గురువారం రహదారి ఏర్పాటుకు భూమి పూజ మండల తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో రోడ్డుకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, కోఆర్డినేటర్ రంగారెడ్డి, నాగరాజు యాదవ్, ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణం పరిరక్షించడం అందరి బాధ్యత

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్టేట్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే సుదర్శన్ తో కలిసి స్టేట్ బ్యాంక్ మేనేజర్ మహేష్ , మొక్కలు నాటారు, మహేష్ మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణం, ఆరోగ్యం, మరియు ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. అవి గాలిని శుభ్రపరిచి, ఆక్సిజన్‌ను అందిస్తాయి, నేల కోతను తగ్గిస్తాయి, జీవవైవిధ్యాన్ని పెంచుతాయి, ఆహారం, కలప, ఔషధాలను అందిస్తాయి అని పెరటిలో లేదంటే ఇంటి చుట్టుపక్కల పలు రకాల మొక్కలు పెరుగుతూ ఉంటాయి. కొందరు ఇంట్లో కొంచెం ఖాళీ స్థలం ఉన్నా దాన్ని మొక్కలతో నింపేస్తారు. పూల కుండీల్లో తమకు నచ్చిన మొక్కలను పెంచుకుంటూ, ప్రాణంగా చూసుకుంటారని, మొక్కలను పెంచడం వల్ల అదనంగా మనకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల అధ్యాపకులు కె బషీర్ అహ్మద్, బి ఉమాశంకర్, ఎన్ఎస్ఎస్ పి ఓ లు ఎం శ్రీలేఖ డి శివన్న కే రవికుమార్ ఆర్ఆర్ సి వి జయ ప్రకాష్ పాల్గొన్నారు.

భవిత కేంద్రంనకు ఐరన్ డోర్స్ ప్రధానం

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని ఎంజిఎం పాఠశాల ప్రక్కన ఉన్న భవిత కేంద్రం నకు సరైనా డోర్ లేక గతంలో అనేక మార్లు ఈ భవిత పాఠశాలలో అకతాయిలు డోర్స్ పగలగొట్టి చిన్న చిన్న సామాగ్రి ఎత్తుకెళ్ళారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదని, గురువారం రోటరీ క్లబ్ అండ్ ఇన్నర్ వీల్ తరపున గోవర్ధన్ రెడ్డి, పవిత్ర వారు భవిత కేంద్రంనకు ఐరన్ డోర్స్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ హాజరయ్యి, భవిత కేంద్రంనకు ఏర్పాటు చేసిన ఐరన్ డోర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ దాతలను మున్సిపల్ చైర్ పర్సన్ రమేష్ డి.ఈ. రమేష్ కుమార్, ఎంఈఓ లు ఏహెచ్. గంగప్ప, ప్రసన్నలక్ష్మి, లలిత, సూర్యనారాయణ సన్మానించి విద్యాశాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కళ్యాణ్ కుమార్, సెక్రటరీ శ్రీధర్ గౌడ్, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీలక్ష్మి, సెక్రటరీ స్వాతి, విజయ్, మరియు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో గురువారం వైసీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు ప్రణయ్ రెడ్డి ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింద న్నారు. ప్రైవేటీకరణతో పేదలకు వైద్య విద్య అందుకుండా పోతుం దని ఈ ప్రతిపాదనను ప్రభుత్వం విరమించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది అన్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీ గ్రామ కమిటీలు మరియు వాటి అనుబంధ కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సిపి వీరన్న పార్టీ పరిశీలకులు డీ. సురేష్, గంగాధర, అశోక్, ఓబన్న, ఏసీ ఎర్రిస్వామి, ఎర్రిస్వామి రెడ్డి, గ్రామ అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై యాక్షన్ ప్లాన్

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజిఏ) మరియు ఆంధ్రప్రదేశ్ (ఏపీ) యాక్షన్ ప్లాన్‌పై సరళమైన నిర్మాణం. ప్రధానాం శాలుగా పిడి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంత కార్మికులకు 100రోజుల పనిసౌకర్యం కల్పించి పూర్తి చెయ్యాలి. అలాగే కూలీల బడ్జెట్ కూడా పూర్తి చెయ్యాలి అని ఏపీ ప్రభుత్వం ఈ పథకం అమల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, కూలీల భద్రత కోసం బాధ్యతాయుత చర్యలు తీసుకుంటుందని వివరిస్తూ, కూలీలకు కేవైసి పూర్తి చెయ్యాలనీ చెప్పడమైంది. సురక్షిత పనివేళల ఏర్పాటు, హాజరు నమోదు విధానం తదితర వాటిపైన చర్చించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, ఏఓ, ఏపిఓ, టీఏలు, ఎఫ్ఏ లు, తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశాల అకస్మాత్తుగా తనిఖీ

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని పశు వైద్యశాల ను జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ ప్రేమ్ చంద్ గురువారం అకస్మాత్తుగా తనికి చేశారు రికార్డు లను పరిశీలించి సిబ్బందికి తగుసూచనలూ ఇచ్చారు. కూడేరు నందు రామనాయూడూ చెందిన ఎన్ఎల్‌యం యూనిట్ నందు పరిశీలించారు. ఇందులో అనంతపురం ఉపసంచాలకూలూ డాక్టర్ రమేష్ రెడ్డి ఏడి సుబ్రమణ్యమ్, పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు. వి ఏ ఇమ్రాన్ బాషా ఏ హెచ్ ఏ లూ రామంజి దామోదర్ పాల్గొన్నారు.

అర్జీలకు పరిష్కార మార్గాన్ని చూపాలి

విశాలాంధ్ర-శెట్టూరు: ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి బాధ్యతతో పనిచేయాల ఆర్డిఓ వసంత బాబు ఆదేశించారు. గురువారం మండల తాసిల్దార్ కార్యాలయంలో పి.జి.ఆర్.యస్ అర్జీలపై మండల అధికా రులు రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు అనం తరం వారు మాట్లాడుతూ అర్జీలను స్వీకరించిన తర్వాత వాటిని పరిశీలించి న్యాయమైనపరిష్కార మార్గాన్ని అర్జీదారులకు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీవో జిలన్ భాష, మండల వ్యవసాయ అధికారి వాసుకి రాణి ,డిప్యూటీ తాసిల్దార్ అనిల్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో రఘు రామారావు రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌతం, వీఆర్వోలు, సర్వేలను తదితరులు పాల్గొన్నారు.

గురువులకూ ఆటల పోటీలు

విశాలాంధ్ర-బొమ్మనహల్: విద్యార్థులకే పరిమితం కాకుండా గురువు లకూ ఆటల పోటీలు నిర్వ హించేందుకు రంగం సిద్ధమవుతోంది. విద్యా వ్యవస్థల్లో మార్పులు తీసుకు వస్తున్న కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులను సైతం క్రీడలకు ఆహ్వానించి వారిలో నూతనోత్తేజాన్ని నింపా లని నిర్ణయించింది. విద్యార్థులకు నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడ రేషన్ తరహాలోనే వీరికి వివిధ స్థాయిల్లో పోటీలు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి పాఠశాల విద్యా శాఖ నుంచి తాజాగా షెడ్యూల్ విడుదలైంది. పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న వారిని ఎంపిక చేసేం దుకు ఎంఈవోలు ఉపాధ్యాయు లతో సమావేశాలు నిర్వహిస్తు న్నారు. అధికారులు, ప్రధానోపాధ్యా యులతో కూడిన ప్రత్యేక కమిటీల ఆధ్వ ర్యంలో జట్ల ఎంపిక జరగనుంది. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు జారీ అయ్యాయి. నవంబర్ మొదటి వారంలో ఉపాధ్యాయులతో సమా వేశం ఏర్పాటు చేసి జట్ల ఎంపిక చేపట్ట నున్నట్లు ఎంఈవో మల్లికార్జునతెలి పారు. ఆసక్తి ఉన్న వారంతా పోటీలకు సన్నద్ధం కావాలని సూచించారు. గురువుల్లో మహిళలకు త్రోబాల్, పురుషులకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తారు. మండల స్థాయిలో నవంబరు 15, 16 తేదీల్లో, డివిజన్ స్థాయిలో 22, 23 తేదీల్లో, జిల్లా స్థాయిలో 28, 29, 30 తేదీల్లో, రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబర్ 6, 7 లేదా 13, 14, 15 తేదీల్లో జరగనున్నాయి. సంబంధిత విద్యా శాఖ అధికారులు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యద ర్శులకు నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. మండలాల్లో పోటీల నిర్వహణ అధికారులుగా ఎంఈఓ-1, 2 వ్యవహ రించనున్నారు. వీరు స్పోర్ట్స్ కోఆర్డినే టర్లుగా వ్యవహరిస్తారు. డివిజన్, జిల్లా స్థాయిల్లో సంబంధిత సమన్వ యకర్తలు జిల్లా ఉప విద్యా శాఖధికారులు, ఫెడరేషన్ కార్యద ర్శులు పర్యవేక్షిస్తారు. రాష్ట్ర స్థాయిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్లు బాధ్యతలు చూస్తారు.

మెరుగైన సేవలు అందించండి

విశాలాంధ్ర-గుంతకల్లు: స్థానిక అంగన్వాడి కేంద్రాల్లో మెరుగైన సేవలు అందించండి అని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ గుంతకల్ రెవెన్యూ డివిజన్ నెంబర్ ఎస్ హరిప్రసాద్ యాదవ్ అన్నారు. ఈ సంద ర్భంగా గురువారం వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో పరిశీలించారు. అనంతరం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్ హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మెదగైన సేవలు అందిస్తున్న అంగన్వాడి కేంద్రాలు మరింత మెరుగైన సేవలు అందించాలని అన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, 63 అంగనవాడి కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల వారోత్సవాలు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ రామారావు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్ అధ్యక్షతన అక్టోబర్ 21 నుండి 30వ తేదీ వరకు బుధవారం పోలీస్ అమరవీరుల ముగింపు వారోత్సవాల సందర్భంగా ఎస్ ఐ సురేష్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను వివరిస్తూ వారి జీవిత చరిత్రను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో విద్యార్థినీ విద్యార్థులకు పోలీసులు ఉపయోగించే పోలీసులు ఆయుధాలను గురించి, ఎఫ్ ఐ ఆర్, తదితర సెక్షన్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహర్షి దయానంద గురుకులం విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ తప్పకుండా చేయించుకోవాలి

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని పలు గ్రామాలలో మరుట్ల రెండవ కాలనీలో గురువారం ద్వామ ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష ఆకస్మిక తనిఖీ చేశారు.అలాగే తిమ్మాపురం గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో చేపట్టిన ఫీడర్ ఛానల్ పనిని క్షేత్రస్థాయిలో మస్టర్‌లను వెరిఫికేషన్ చేయడం జరిగింది తదనంతరం మరుట్ల-2లో క్షేత్రస్థాయి సిబ్బంది చేస్తున్నటువంటి ఈ-కేవైసీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని జాబ్ కార్డులో ఉన్న ప్రతి కూలి లేదా శ్రామికుడు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య, టి ఏ అనిల్ కుమార్ సంబంధిత గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నవజాత శిశువు మృతిపై విచారణ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం ఆర్‌డిటి ఆసుపత్రిలో నవజాత శిశువు మృతి చెందిన ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.దేవి విచారణ చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవులదట్ల పరిధిలోని టీ.వీరాపురం గ్రామానికి చెందిన తులసి (భార్య: లక్ష్మీకాంతరెడ్డి) కాన్పు కోసం కళ్యాణదుర్గం ఆర్‌డిటి ఆసుపత్రిలో చేరగా, కాన్పు సమయంలో శిశువు మృతి చెందినది.ఈ ఘటనపై బాలింత తరపువారు ఆసుపత్రి వద్ద నిరసన తెలిపారు. సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎంహెచ్ఓ డాక్టర్ బి.దేవి ఆవులదట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, మహిళ ఆసుపత్రికి చేరే సమయానికే గర్భంలోనే శిశువు మృతి చెందినట్లు తెలిసిందని డాక్టర్ దేవి తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోందని, నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహణ

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో గురువారం నియోజకవర్గస్థాయిలో నార్పల, బుక్కరాయ సముద్రం, యా పుట్లూరు ,శింగనమల, గార్లదిన్నె మండలాలలో మండల స్థాయి లో ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నియోజకవర్గస్థాయి లో భారత రాజ్యాంగము రాజ్యాంగం యొక్క విశిష్టత రాజ్యాంగం యొక్క ప్రాధాన్యత తదితర అంశాలపై వ్యాసరచన వకృత్వ పోటీలను విద్యా అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. శింగనమల నియోజకవర్గంలోని 6మండలాల విద్యాధికారులు కృష్ణయ్య, నారపరెడ్డి, నగేష్, జయరాం రెడ్డి, శ్రీదేవి, షఫీ, నాగేంద్ర ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నార్పల ఎమ్మార్సీ సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి, శాంత ప్రకాశ్ రెడ్డి, బ్రహ్మ, సునీత, వెంకటేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-బెళుగుప్ప: ఉరవకొండ నియోజక వర్గంలో అధిక వర్షాలు వల్ల రైతులు సాగుచేసిన వివిధ రకాల పంటలు తీవ్రంగా నష్టపోయాయని సాగు చేసి నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు సిపిఎం పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. గురువారం మంత్రి ఉరవకొండలో పర్యటించిన సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు ఆయనను కలిసి పలు సమస్యలపై మెమోరాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్ ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, ప్రాంతీయ కమిటీ సభ్యులు జ్ఞానమూర్తి పాల్గొన్నారు.

ఆడిట్ పేరుతో ఇబ్బంది పెడుతున్న అధికారులపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-తాడిపత్రి: ఆడిట్ పేరుతో వ్యాపారస్తులను ఇబ్బంది పెడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు గురువారము భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రథసారథి పీవీఎం మాధవ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ జీఎస్టీ అమలవుతున్నప్పటి నుంచి ఆడిట్ పేరుతో వ్యాపారస్తులను అధికారులు ఇబ్బంది పెడుతున్నారన్నారు. జిఎస్టి అధికారులకు సంబంధం లేకుండా ఆడిట్ జరిగే విధాన వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యకు తగిన పరిష్కారం చూపడానికి ప్రయత్నం చేస్తానని పివిఎం మాధవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు జంగం రెడ్డి అంకాల రెడ్డి, శింగరి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతోనే అన్నదానం

విశాలాంధ్ర-ధర్మవరం: దాతల సహకారంతోనే అన్నదాన కార్యక్రమాన్ని పంపిణీ చేస్తున్నామని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 260 మందికి అన్నదాన కార్యక్రమాన్ని వారు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా షీలా నాగేంద్ర, పి ఆర్ సి గుప్తా, సహకార దర్శి కేత లోకేష్, గర్రె రమేష్ బాబు, కోశాధికారి వంకదారి మోహన్ మాట్లాడుతూ తాము చేపట్టే ఈ అన్నదాన కార్యక్రమం రోగులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అంతేకాకుండా యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను కూడా చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ యువర్స్ ఫౌండేషన్ సంస్థ చేస్తున్న సేవలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకం అవుతాయని, రోగులకు ఈ అన్నదాన పంపిణీ ఒక వరంలాగా మారిందని తెలుపుతూ ప్రభుత్వ ఆసుపత్రి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అల్పాహారం పంపిణీ చేయడంలోనే తృప్తి ఉంది

విశాలాంధ్ర-ధర్మవరం: అల్పాహారం పంపిణీ చేయడంలోనే తృప్తి ఉందని శ్రీ సత్య సాయి సేవాసమితి-2 సుబ్బ దాసు భజన మందిరం పిఆర్టి సర్కిల్ నిర్వాహకులు తెలిపారు. వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 200 మంది రోగులకు పాలు బ్రెడ్డు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సేవాదాతగా ఏ. సత్యనారాయణ, రాధా రాణి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ త్రిపేంద్ర నాయక్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి -2 వారు చేస్తున్న ఈ సేవా కార్యక్రమం రోగులకు వరంగా మారిందని, వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరి కొంతమంది దాతలు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమం కోసం విరాళం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : విశ్రాంత ఉద్యోగుల భవనంలో పెన్షనర్ల సంక్షేమం కొరకు, భవన మౌలిక సదుపాయాల కల్పన కోసం గురువారం రూ.పదివేల నగదును అందజేశారు. రిటైర్డ్ ప్రైమరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు ఎం. రామచంద్రప్ప కుమార్తె శ్రీమతి ప్రమీల తన తండ్రి జ్ఞాపకార్థం విశ్రాంత ఉద్యోగుల సంఘంనకు రూ.పది వేలు విరాళంగా సంఘ సభ్యులకు అందజేశారు. సంఘం తరపున కీర్తిశేషులు రామచంద్రప్ప ఇద్దరు కూతుళ్లకు అభినందనలతో కూడిన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున, తిప్పే స్వామి, పాండురంగ, మరెన్న ఇస్మాయిల్, వీరభద్రయ్య, అంపన్న, నరసింహులు, కృష్ణంరాజు, విజయకుమార్, కృష్ణమూర్తి, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీతను హేళన చేసిన ఎమ్మెల్యేపై ఆగ్రహం

విశాలాంధ్ర-రాయదుర్గం: మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు భగవద్గీతను హేళన చేస్తూ చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజంలో భగవద్గీత వల్ల ఎవరి జీవితాలు బాగుపడలేదని చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వ్యక్తి టిటిడి ట్రస్ట్ సభ్యుడిగా కొనసాగడం తగదని, వెంటనే రాజీనామా చేయాలని, అలాగే తెలుగుదేశం పార్టీ ఆయనపై చర్యలు తీసుకోవాలనివిశ్వహింద పరిషత్ డిమాండ్ చేశారు భవిష్యత్తులో హిందూ ధర్మగ్రంథాలను అవమానించే వారిపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దేవిరెడ్డిపల్లి రాజేష్, ప్రఖండ అధ్యక్షుడు మద్దిలేటి సత్యనారాయణ, బజరంగ్ దళ్ సంయోజక్ వగ్గా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికే గుర్తింపు కార్డులు

విశాలాంధ్ర-రాప్తాడు: క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియను మరింత బలో పేతం చేయడానికే ఎన్ని కల సంఘం బీఎల్ఓలకు గుర్తింపు కార్డులు జారీ చేస్తోందని రాప్తాడు నియోజకవర్గ ఎన్నికల నమోదు సహాయ అధికారి బి.విజయకుమారి తెలిపారు. గురువారం రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సువర్ణతో కలిసి బూత్ లెవల్ అధికారులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఏఈఆర్ఓ విజయకుమారి మాట్లాడుతూ ఓటర్ల వద్దకు వెళ్ళినప్పుడు ఎదుర్కొంటున్న సవాళ్లను గమనించిన ఎలక్షన్ కమిషన్, బీఎల్ఓలకు, పౌరులకు మధ్య అంతరాలు తొలగించి, వారిని మరింత ఇంటరాక్టివ్‌గా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కార్డులపై పోల్ ప్యానల్ లోగో, పేరు, దాని కింద బీఎల్ఓ ఫొటో, పేరు అసెంబ్లీ నియోజకవర్గం పేరు, కార్డ్ దిగువ భాగంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) సంతకం కూడా ఉంటుందన్నారు. బీఎల్ఓలకు ఈ ఐడీ కార్డులు ఉండడం వల్ల, పౌరులు వారిని సులభంగా గుర్తించగలుగుతారు. వారికున్న సందేహాలను అడిగి, తగిన సమాధానం పొందగలుగుతారన్నారు. దీని వల్ల ఎన్నికల కార్యకలాపాలు చాలా సులభతరం అవుతాయన్నారు. బీఎల్?ఓలు ఇంటింటికీ తిరిగి పనిచేయాల్సి ఉన్నందున వారికి సరైన గుర్తింపు కార్డు లేకపోవడం క్షేత్రస్థాయిలో బీఎల్ఓలకు ఇబ్బందులు ఎదురవుతున్నందున ఐడీ కార్డులు ఇవ్వడం వల్ల వారిని గుర్తించడం సులభం అవుతుందని, పౌరులు కూడా వారితో నమ్మకం మాట్లాడడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.